# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



పోతారం(ఎస్)లో పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్ రూరల్, అక్టోబర్ 4 : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పోతారం(ఎస్) గ్రామంలో రూ.16 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పల్లెలకు నూతన శోభను తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిరాదరణకు గురైన గ్రామాలు నేడు అభివృద్ధికి చిరునామాగా మారాయన్నారు. గ్రామానికో వైకుంఠధామం, పల్లె ప్రకృతివనం, డంపింగ్ యార్డు, గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ అందించి పల్లెలను అభివృద్ధిలో ముందువరుసలో నిలబెట్టిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. తెలంగాణలోని పల్లెలు నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, సర్పంచ్ బత్తిని సాయిలు, ఎంపీటీసీ బొమ్మగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మంగ, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకన్న, మాజీ ఎంపీటీసీ ఆలేటి అరవింద్, రైతుబంధు సమితి అధ్యక్షుడు ఆలేటి కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వ పాలన

చేర్యాల, అక్టోబర్ 4 : ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా తప్పక ఏర్పాటు చేస్తుందని ఆప్కో రాష్ట్ర మాజీ చైర్మన్ మండల శ్రీరాములు తెలిపారు. చేర్యాల పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష, పట్టణంలోని అంగడి బజార్ అంబేద్కర్ విగ్రహ సమీపంలో రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం ఆప్కో రాష్ట్ర మాజీ చైర్మన్ మండల శ్రీరాములు దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. దీక్షలో జేఏసీ ప్రతినిధులు రామగల్ల పరమేశ్వర్, పుర్మ ఆగంరెడ్డి, తడ్క లింగమూర్తి, అందె బీరయ్య, రామగల్ల నరేశ్, పుల్లని వేణు, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు బోయిని రాజు పాల్గొన్నారు.

## నేడు కొమురవెల్లికి ఎమ్మెల్యే

కొమురవెల్లి, అక్టోబర్ 4 : నేడు(గురువారం) కొమురవెల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పాత కమాన్ వద్ద నూతనంగా నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు తరలిరావాలని కోరారు.

## జాతీయ అవార్డుకు ఎంపిక

హుస్నాబాద్, అక్టోబర్ 4 : సర్దార్ సర్వాయి పాపన్న జాతీయ అవార్డుకు హుస్నాబాద్ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పూదరి వరప్రసాద్‌గౌడ్ ఎంపికైనట్లు బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ తెలిపారు. బుధవారం హైదరాబాద్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వరప్రసాద్‌కు అవార్డు ఎంపిక పత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. వచ్చే నెల 15న ఢిల్లీలో వరప్రసాద్‌కు అవార్డు ప్రదానం చేయనున్నట్లు రాధాకృష్ణ తెలిపారు.

# పల్లెలకు కొత్త శోభ

## నేడు నూతన పంచాయతీ భవనాలు ప్రారంభం



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పెరుకబండ నూతన గ్రామ పంచాయతీ భవనం

బెజ్జంకి, అక్టోబర్ 4 : మండలంలో గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నూతన భవనలను నిర్మించడంతో కొత్త శోభ సంతరించుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలాభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేయడంతో అభివృద్ధిలో ఆదర్శంగా మారాయి. మండలంలోని ప్రధాన గ్రామ పంచాయతీలకు దూరంగా ఉన్న నర్సింహులపల్లి, పెరుకబండ, తిమ్మాయ్యపల్లి, చీలాపూర్‌పల్లి, తలారివానిపల్లిలను ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయి. గురువారం మండంలోని క్రాసింగ్‌లో నూతన పంచాయతీ భవనం, సీసీ రోడ్ల నిర్మాణం, తోటపల్లిలో అంబేద్కర్ సంఘం భవనం, లైబ్రరీ, పెరుకబండలో నూతన పంచాయతీ, మహిళా సమాఖ్య భవనం, గుండారంలో పంచాయతీ భవనం, రజక సంఘం భవనం, తిమ్మాయ్యపల్లిలో నూతన పంచాయతీ భవనంతోపాటు ఇతర అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు ప్రారంభించనున్నారు.

# తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

## తెలంగాణ రేషన్ డీలర్ల జేఏసీ కన్వీనర్, జిల్లా అధ్యక్షుడు రవీందర్

కొమురవెల్లి, అక్టోబర్ 4 : తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలంగాణ రేషన్ డీలర్ల జేఏసీ కన్వీనర్, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి రవీందర్ అన్నాడు. బుధవారం కొమురవెల్లి మండలంలోని గురువన్నపేట రేణుకాఎల్లమ్మ ఆలయ ఆవరణలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాండ్లపల్లి చంద్రం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో ఎండ్లుగా కష్టనష్టాలను భరిస్తూ జీవనం సాగిస్తున్న రేషన్ డీలర్లను గుర్తించి కమీషన్ రూ.90 నుంచి రూ.140కి పెంచడం శుభపరిణామమన్నారు. అనంతరం రవీందర్, చంద్రంను రేషన్ డీలర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, నాయకులు మేకల యాదగిరి, ఆయా మండలాల అధ్యక్షులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం



హుస్నాబాద్ టౌన్ : సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 4 : పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. హుస్నాబాద్‌లోని 7,16 వార్డుల్లో టీయూఎఫ్ ఐడీసీకి చెందిన రూ.40 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ నాడు అభివృద్ధి కొన్నివార్డులకే పరిమితమై ఉండేదని, నేడు అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా పేదలు నివసించే ప్రాంతాల్లో మురుగు కాల్వలు, సీసీరోడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సహకారంతో పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రాజశేఖర్, ఏఈ సాయిప్రణీత్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, వార్డు కౌన్సిలర్లు లావణ్యసది, వల్లపు రాజు, బీఆర్‌ఎస్ నాయకులు నవీన్‌రావు, కాంట్రాక్టర్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగాలి



చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎంపీపీ కీర్తి

కోహెడ, అక్టోబర్ 4 : ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ కీర్తి అన్నారు. బుధవారం మండలంలోని నాగసముద్రాల చెరువులో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో 35 నుంచి 40 ఎమ్ఎమ్ సీడ్ చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. బస్వాపూర్‌కు 33 వేలు, సీసీపల్లికి 51 వేలు, వెంకటేశ్వర్లపల్లికి 30 వేలు, ధర్మసాగర్‌పల్లికి 15774, కూరెల్లకు లక్షా 17 వేలు, నారాయణపూర్‌కు 72 వేలు, పరివేదకు 66 వేలు, రామచంద్రాపూర్‌కు 31,776, సముద్రాలకు 51 వేలు, తీగలకుంటపల్లికి 89,286, వరికోలుకు వెయ్యి, వింజపల్లికి 37,446, నకిరెకొమ్ములకు 40,476, మొత్తం 6,52,772 చేప పిల్లలను చెరువుల్లో వదలనున్నట్లు తెలిపారు. 80 నుంచి 100 ఎంఎం సైజు గల చేప పిల్లలను బస్వాపూర్‌లో 66 వేలు, గుండారెడ్డిపల్లిలో 13,392, సింగరాయ ప్రాజెక్టులో 1,60,000, కోహెడ చెరువులో 42 వేలు, సముద్రాల చెరువులో 51 వేలు, పెద్ద చెరువులో 76 వేలు, శనిగరం రిజర్వాయర్‌లో 9,88,000 చేప పిల్లలను విడుదల చేయనున్నట్లు చెప్పారు. అనంతరం చెంచెల్‌చెర్వుపల్లిలో సర్పంచ్ భీంరెడ్డి సత్యవతి, కూరెల్లలో సర్పంచ్ రమేశ్‌తో కలిసి చెరువుల్లో చేప పిల్లలను వదిలారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ రవీందర్, ఎంపీటీసీ మల్లవ్వ, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ రూరల్ : ఎంపీపీ కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

## ఎంపీపీ కుటుంబానికి మంత్రి పరామర్శ

హుస్నాబాద్ రూరల్, అక్టోబర్ 4 : హుస్నాబాద్ ఎంపీపీ మానస, జిల్లెలగడ్డ సర్పంచ్ స్వరూప తండ్రి భూక్య బీల్యానాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ బుధవారం జిల్లెలగడ్డకు వెళ్లి ఎంపీపీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బీల్యానాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మద్దూరు ఎంపీడీవోకు సన్మానం



ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 4 : ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి మాస్టర్స్ గేమ్స్ పోటీల్లో భాగంగా పరుగు పందెంలో ప్రథమ బహుమతి అందుకున్న మద్దూరు ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్‌ను బుధవారం మండల పరిషత్ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. మాస్టర్స్ గేమ్స్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎంపీడీవో ఉత్తమ ప్రతిభ కనబర్చడం అభినందనీయమని వారు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీవో ఖాజామైనొద్దీన్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, మాధవ్‌జాదవ్, రాజు, సిద్ధేశ్వర్, భాస్కర్, శ్రీకాంత్, అనిత, రేణుక, అశోక్, నరేశ్, కిరణ్, మహేందర్, రంజిత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

చేర్యాల, అక్టోబర్ 4 : మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన తరిగొప్పుల అనూష ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబానికి ఎన్‌ఆర్ఐ పెడుతల అమరేందర్‌రెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయం ప్రకటించారు. బుధవారం అమరేందర్‌రెడ్డి ప్రకటించిన ఆర్థిక సాయాన్ని మృతురాలి భర్త రాజుకు గ్రామస్తుడు బండోజు భాస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఎన్‌ఆర్ఐ అమరేందర్‌రెడ్డి, ఆయన సోదరుడు, సర్పంచ్ ఎల్లారెడ్డి గ్రామంలో పేదలను అన్ని విధాలుగా అదుకుంటున్నట్లు తెలిపారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

చేర్యాల, అక్టోబర్ 4 : భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 8న జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే గర్జన సభకు కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఏఐటీయూసీ, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అందె అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక గర్జకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య, బండారి సిద్ధయ్య, ఎగుర్ల మల్లయ్య, భద్ర య్య, ప్రేమ్‌కుమార్, కొండయ్య, వెలుగల యాదగిరి, తిగుల్ల రాకేశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



కార్మిక గర్జన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అశోక్